క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

అయిజ: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశానికి అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు హాజరవుతున్నట్లు తెలిపారు.

నామమాత్రంగా పౌరహక్కుల దినోత్సవం



మానవపాడు: పౌరహక్కుల దినోత్సవాన్ని శనివారం మండలంలోని అమరవాయిలో నామమాత్రంగా నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు మాట్లాడిన అనంతరం ఆర్ఐ రజనీకాంత్‌రెడ్డి మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలోనే పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్కడ ఉన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారి ఆర్ఐ తూతూ మాత్రంగా పౌరహక్కుల దినోత్సవం నడపడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నామమాత్రంగా పౌరక్కుల దినోత్సవం నిర్వహించడంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు శనివారం ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిశారు. వనపర్తిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ హనుమంతురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాందేవ్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




గట్టు: మండలంలోని చిన్నోనిపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం పూర్వ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు సిద్ధమయ్యే 5వ తరగతి విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా స్టడీ మెటీరియల్‌ను పాఠశాల పూర్వ విద్యార్థులకు హెడ్మాస్టర్ ప్రభాకర్‌కు అందజేశారు. గురుకుల దరఖాస్తు పత్రాలను సైతం పూర్వ విద్యార్థులు సమకూర్చారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఓబులేష్, వీరకుమార్‌రెడ్డి, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

మానవపాడు: మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో శుక్రవారం ప్రమాదవశాత్తు మృతి చెందిన మద్దిలేటి(45) కుటుంబానికి మండల కోఆప్షన్ నెంబర్ మహ్మద్ సిరాజ్ పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

టికెట్ల కోసం వెయిటింగ్



ఉండవెల్లి: మండలంలోని జోగళాంబ రైల్వే హాల్ట్‌లో తెల్లవారు జామున ప్రయాణికులు రైలు టికెట్ల కోసం వెయిటింగ్ చేస్తున్నారు. రైలు రావడానికి 10 నిమిషాల ముందు టికెట్లు ఇచ్చే కౌంటర్ ఓపెన్ చేస్తున్నారు. ఈ సమయంలో రైలు వస్తుండగా టికెట్ తీసుకునేందుకు వేచి ఉండాల్సి వస్తోంది. ముందే టికెట్లు ఇచ్చేందుకు టికెట్ మాస్టర్ లేకపోవడంతోనే ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. రైలు మిస్సవుతామని భయంతో హడావుడిగా రైలు ఎక్కాల్సి వస్తోందని పేర్కొన్నారు. కౌంటర్‌లో టికెట్ మాస్టర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



అలంపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ నర్సయ్య



అమరవాయిలో..



రాయాపురంలో..

నిర్లక్ష్యంతోనే సంక్షేమానికి దూరం

గద్వాల అర్బన్: గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ప్రజలకు సంక్షేమానికి దూరమయ్యారని జెడ్పీచైర్‌పర్సన్ సరిత అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 10, 14వ వార్డుల్లో, మండలంలోని గోన్‌పాడులో ఆమె సందర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, శంకర్, ఇసాక్, తిమ్మన్న, సత్యం, దినేష్ ఉన్నారు.

అలంపూర్: ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. అలంపూర్ మున్సిపాలిటీలో 5, 6వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా పాలనలో సంక్షేమ పథకాల కోసం జిరాక్స్ దరఖాస్తులను తీసుకరావద్దని సూచించారు. 5వ వార్డులో 362, ఇతరములు 37, 6వ వార్డులో 305, ఇతరములు 35 వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

మానవపాడు: మండలంలోని అమరవాయి, కలుకుంట్ల గ్రామాల్లో తహసీల్దార్ జుబెర్ మొహీనొద్దీన్, ఎంపీడీఓ రమణారావు ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె, పాతపాలెం సెంటర్లను తహసీల్దార్ సరితారాణి పరిశీలించారు. మొత్తం 1402 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

మల్దకల్: మండలంలోని చర్లగార్లపాడు, నీలిపల్లి, పెద్దొడ్డి, శేషంపల్లి గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. సందర్భంగా పెద్దొడ్డి, శేషంపల్లిలో తహసీల్దార్ హరికృష్ణ, చర్లగార్లపాడు, నీలిపల్లిలో ఎంపీడీఓ కృష్ణయ్య దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం ఆయా గ్రామా ల్లో 994 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.



గద్వాలలోని 10వ వార్డులో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ సరిత

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడు ఇటిక్యాలపాడు గ్రామాల్లో 753 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కంచుపాడులో 444, ఇటిక్యాలపాడులో 309 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

ధరూరు: మండలంలోని ర్యాలంపాడు, మన్నాపురం, భీంపురం, చింతరేవులలో నిర్వహించారు. నాలుగు గ్రామాల్లో మొత్తం 1,960 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

గట్టు: ప్రజాపాలన కార్యక్రమం రాయాపురం, చిన్నోనిపల్లె, పెంచికలపాడు గ్రామాల్లో అధికారులు నిర్వహించారు. రాయాపురంలో జడ్పీటీసీ బాసు శ్యామల ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం, తహసీల్దార్ ధనుంజయ దరఖాస్తులు స్వీకరించారు. చిన్నోనిపల్లెలో ఎంపీఓ మహేష్, సర్పంచు ఉమాదేవి, పెంచికలపాడులో డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయి. గట్టు గ్రామ పంచాయతీలో రేషన్ డీలర్ల ద్వారా రేషన్ కార్డు కల్గిన కుటుంబాలకు దరఖాస్తు పత్రాలను ఎర్పంచ ధనలక్ష్మి ఉచితంగా పంపిణీ చేశారు.

రాజోళి: మండలంలోని చిన్న ధన్వాడలో 327, తుమ్మిళ్లలో 682 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ గోవిందు రావ్ తెలిపారు.

అలంపూర్ రూరల్: మండలంలోని గొందిమల్ల, బైరంపల్లి గ్రామాల్లో 590 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ మంజుల, ఎంపీఓ చంద్రకళ తెలిపారు. రెండు గ్రామాల్లో మొత్తం 590 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

శాంతినగర్: ప్రజాపాలనలో తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రవీంద్ర సూచించారు. వడ్డేపల్లి మండలంలోని జూలెకల్, జిల్లెడుదిన్నె గ్రామాల్లో ఎంపీడీఓ రవీంద్ర, తహసీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరించారు. జూలెకల్‌లో 491, కొత్త రేషన్ కార్డుల కోసం మరో 194 దరఖాస్తులు, జిల్లెడుదిన్నెలో 194, రేషన్ కార్డుల కోసం 91 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు. జక్కిరెడ్డిపల్లి ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. జూలెకల్‌లో మండల ప్రత్యేకాధికారి ముషాహిదాబేగం హాజరై దరఖాస్తులు స్వీకరించారు.



ర్యాలంపాడులో..



ఇటిక్యాలపాడులో..



నీలిపల్లిలో..

వినోదం కారాదు విషాదం

- నూతన సంవత్సరం వేళ జరభద్రం
- తల్లిదండ్రులూ తస్మాత్ జాగ్రత్త..

గద్వాల: ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చిన 2023కు వీడ్కోలు పలుకుతూ.. నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలుకుతూ సంబరాలు అంబరాన్ని తాకుతాయి. ఇప్పటికే యువత కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధమవుతున్నారు. సరదాలూ.. సంబరాలు ఉండాల్సిందే. అది శృతి మించితేనే సమస్య.. నూతన సంవత్సరం వేళనే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. వినోదం శృతిమించి విషాదాన్ని మిగిల్చిన సంఘటనలు మనకు చాలానే ఉన్నాయి.

సంబరాలు చేసుకోండి కానీ..

జిల్లాలో ప్రతిఏటా నూతన సంవత్సర వేడుకల్లో అపశృతులు జరుగుతూనే ఉన్నాయి. కొందరిని విషాదంలోకి నెట్టుతూనే ఉన్నాయి. అనుకోని విషాదాలను అరికట్టి నూతన సంవత్సర వేడుకలను ఇంట్లోనే ఉత్సాహంగా నిర్వహించుకుందాం.

- నూతన సంవత్సర వేడుకల సందడి అంతా విద్యార్థులు, యువతదే. పోలీసుల ఆంక్షలు, నిబంధనలను పాటిస్తూ వేడుకలను తమ నివాసంలో తల్లిదండ్రులు, బంధువుల మధ్య నిర్వహించుకోవడం ఉత్తమం.
- ఎంత సందడి చేసినా అది ఇతరులకు ఇబ్బందికరంగా మారకూడదు. రోడ్లపై వెళ్తున్న పరిచయం లేనివారిని నిలువరించడం, వారి చుట్టూ గుమిగూడి హడావుడి చేయడం మంచిది కాదు.
- నూతన సంవత్సరం ఆగమనం వేళ బైకులూ, అందులోనూ హైస్పీడ్ బైకులకు దూరంగా ఉండాలి. అర్ధరాత్రి వేళ రద్దీగా ఉండే రోడ్లపై మితిమీరిన వేగంతో చక్కర్లు కొడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. ఇతరులను భయభ్రాంతులకు గురిచేయొద్దు. మద్యానికి దూరంగా ఉండడం శ్రేయస్కరం.
- మూడేళ్లుగా జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు భారీగా నమోదయ్యాయి. గతంలో ఈ కేసుల్లో పట్టుబడినా కేవలం జరిమానా విధించేవారు. 31వ తేదీ రాత్రి ఏమాత్రం తేడా జరిగినా కటకటాలలో వేడుకలు చేసుకోవాల్సి ఉంటుందని గుర్తించాలి.
- పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. రద్దీ ప్రాంతాలు, ప్రార్థన మందిరాల దగ్గర పోలీసు పికెట్ ఏర్పాటు చేసి ఉత్సవాల్లో అపశ్రుతులు జరగకుండా నివారించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే జిల్లా ఎస్పీ రితీరాజ్ ఆదేశాలు జారీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే విజయుడు



ధర్మవరంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఎర్రవల్లిచౌరస్తా: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాల్లోని ధర్మవరం, నక్కలపల్లి గ్రామాల్లో శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి వారికి రసీదు ఇవ్వాలన్నారు. మూడోరోజు నక్కలపల్లిలో 118, బుడ్డారెడ్డిపల్లిలో 159, ధర్మవరంలో 479, తిమ్మాపురంలో 355 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ధర్మవరంలో ఆర్డీఓ చంద్రకళ పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, శేఖర్‌గౌడ్, మహేశ్వరెడ్డి, అధికారులు ఉన్నారు.

పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

అలంపూర్: ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురిని ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. మానవపాడు మండలం పల్లెపాడుకు చెందిన పరశురాము కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకుని ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించించారు. ఇదే మండలంలోని చెన్నిపాడుకు చెందిన దీపిక అనారోగ్యంతో కర్నూల్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో పరామర్శించినట్లు తెలిపారు. అయిజ మండలం తిమ్మాజిపల్లికి చెందిన సోమన్నను, అయిజ మున్సిపాలిటీకి చెందిన శివకు శస్త్ర చికిత్స చేయడంతో ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించినట్లు తెలిపారు. అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మానవపాడు కస్తూర్బాలో స్వయం పరిపాలన నిర్వహించిన విద్యార్థులు

మానవపాడు: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థుల నైపుణ్యాలు ప్ర దర్శించి, తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఉత్తమంగా విద్యా బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఎంఈఓగా శ్రావంతి, ఎస్ఓగా బీ చంద్రకళ, డీఈఓగా జైశీల, జీసీడీఓగా సునితలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎస్ఓ అనురాధ, ఉపాధ్యాయులు గీత, శ్రీలక్ష్మి, సాయిసునీత, మహేశ్వరి, సువర్ణ, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులకు షోకాజ్ నోటీసులు



అమరవాయి ప్రజాపాలన కార్యక్రమంలో ఖాళీ కుర్చీలు

మానవపాడు: ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా అధికారులు సమయపాలన పాటించకపోవడంతో తహసీల్దార్ జుబెర్ మొహీనొద్దీన్, ఎంపీడీఓ రమణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆలస్యంగా వచ్చిన నలుగురు అధికారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, మంజుల, పరశురాముడు, మహేష్‌లకు నోటీసులు ఇచ్చినట్లు ఎంపీడీఓ రమణారావు తెలిపారు. శనివారం సైతం చాలా మంది అధికారులు ఆలస్యంగా వచ్చారు. అ ధికారులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



గద్వాల అర్బన్: జిల్లా మైనార్టీ ఉద్యోగుల సంఘం 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ బషీర్, ప్రధాన కార్యదర్శి కలీం, అసోషియేషన్ అధ్యక్షుడు అజ్మతుల్లా, సభ్యులు సోలమన్, షేక్ నదీం, ఎండీ ఖాజా, అనిల్‌కుమార్, షంషీర్ ఉన్నారు.

స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలి

గద్వాల: ఇటీవల నిలిచిపోయిన మల్టీజోన్–2లోని జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులకు తక్షణమే ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించి, మల్టీజోన్–2లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్లకు న్యాయం చేయాలని స్కూల్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గొబ్బూరి గోపీనాథ్, ప్రధాన కార్యదర్శి నాగరాజులు డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎనిమిదేళ్లుగా ప్రమోషన్స్ ఊసేత్తకుండా కేవలం ఎన్నికల ముందు మల్టీజోన్–1లోని స్కూల్ అసిస్టెంట్లకు, మల్టీజోన్–2లోని ప్రభుత్వ పాఠశాలల స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇచ్చి, మల్టీజోన్–2లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్లకు మొండిచెయ్యి చూపారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హతలున్న ఉపాధ్యాయులందరికీ అడహక్ ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలను పూర్తిచేయాలన్నారు.

సులభ పద్ధతిలో బోధన ఉండాలి



అలంపూర్ చౌరస్తా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ



గంగిమాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ

అలంపూర్: తరగతి గదిలో విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధన ఉండాలని ఉండవెల్లి ఎంఈఓ శివ ప్రసాద్ అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి పాఠశాలలో ఉండవెల్లి, మానవపాడు మండలాల ప్రధానోపాధ్యాయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడారు. ఎంఈఓ వీఆర్, ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య కార్యక్రమం, తరగతి గదిలో బోధనను ఎలా ప్రభావితం చేయాలనే అంశాలపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. పాఠ్యపుస్తకం, టీచర్ డైరీ, వర్క్‌బుక్ మూడు అంశాలు సమానంగా ఉండాలని సూచించారు. సమావేశంలో ఎంఎన్ఓలు రామకృష్ణ, విష్ణు, సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు.

గట్టు: తరగతి గదుల్లో విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఎంఈఓ కొండారెడ్డి సూచించారు. శనివారం గంగిమాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ కొండారెడ్డి సందర్శించారు. నెలాఖరు వరకు అసెస్‌మెంట్‌ను పూర్తి చేయాలని, స్టూడెంట్ ట్రాక్ యాప్‌ను అప్‌లోడ్ చేయాలన్నారు. సబ్జెక్టుల అమరికను పరిశీలించారు. లైబ్రరీ పిరియడ్, టెస్టు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులను సబ్జెక్టుల వారీగా ప్రశ్నలను అడిగి, వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, వర్క్‌షీట్లను పరిశీలించారు. మధ్యాహ్నభోజనం రిజిస్టర్‌ను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే విధంగా పర్యవేక్షించాలని హెడ్మాస్టర్‌కు సూచించారు.

సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోండి



అయిజ: నాబార్డ్ ద్వారా రైతులకు అందించే సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతుసంఘం మండల అధ్యక్షుడు మేకల నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని రైతు సంఘం భవనంలో రైతులకు మండల అధ్యక్షుడు నాబార్డ్ బాండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతేడాది రైతులు రూ.1100 చెల్లించి నాబార్డ్‌లో సభ్యత్వం పొందారన్నారు. సభ్యత్వం పొందిన రైతులకు నాబార్డ్ ద్వారా పరికరాలను, వస్తువులను సబ్సిడీ ధరలకు అందజేస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్‌లు, వేపనూనె, రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు అందజేస్తారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ

అలంపూర్: మున్సిపాలిటీలో ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపడదామని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ అన్నారు. అలంపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, ఏఈ మేఘనాథ్ గౌడ్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపట్టాల్సిన పనులపై సమావేశంలో చర్చించారు. పలు అంశాలను చర్చించి పనులు చేపట్టడానికి తీర్మానించారు. 15వ పంచవర్షిక ప్రణాళిక నిధులతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు ఆమోదించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జయలక్ష్మి, ఇంతియాజ్, సుదర్శన్ గౌడ్ కో–ఆప్షన్ సభ్యులు నాగలక్ష్మి, అల్లా బకాష్ ఉన్నారు.

గ్రామాలకు అయోధ్య అక్షతలు



డి.బూడిదపాడు ఆలయం నుంచి అక్షతలు తీసుకెళ్తున్న భక్తులు



పెద్దతండ్రపాడులో..

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం నుంచి అక్షతలను డీ బూడిదపాడు ఆలయానికి తరలించి అక్కడి నుంచి లింగస్వాయికి గ్రామస్తులు మేళతాలలతో ఊరేగించారు.

రాజోళి: అయోధ్య రాముల వారి అక్షతలను మండలంలోని ఆయా గ్రామాల్లో పంపిణీ చేశారు. శనివారం రాజోళి, ముండ్లదిన్నె, మాన్‌దొడ్డి, నసనూరు, పెద్దతాండ్రపాడు, పచ్చర్ల గ్రామాల్లో వీహెచ్‌పీ సభ్యులు, పలు హిందూ సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో అక్షతలు అందించారు. వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవాయిద్యాలతో, భజనలతో ఊరేగింపు నిర్వహించి స్థానిక ఆలయాలకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో అడివి స్వామి, నాగరాజు, వీరేష్, సునిల్, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు



మాంటిస్సోరి పాఠశాల విద్యార్థుల గీతాలపన

అలంపూర్: నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ శనివారం వింటర్ ఫెస్ట్ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా రెండో రోజు ఇంగ్లిష్ నైట్ పేరుతో ఉత్సవాలు చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ కేఎస్వీ రవిప్రకాష్, ప్రిన్సిపాల్ సాంస్కృతిక నృత్యాలు, నాటికలను ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. చదువుతోపాటు విద్యార్థులు ఇతర రంగాల్లో రాణించాలని పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. వింటర్ ఫెస్ట్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.